సంక్రాంతి పండుగకు
ఆంధ్ర ప్రజానీకానికి
శుభసందేశం!

వినూత్న పోకడలతో
విరాజిల్లే వీరరస ప్రణయగాథ
త్వరితగతిని నిర్మించబడుచున్న

ఇందిరారమణా పిక్చర్స్ వారి

పాడక్షన్ నెం.1

నటీనటులు
కృష్ణకుమారి, కల్పన, జి.వరలక్ష్మి
గుమ్మడి, శోభన్‌బాబు, ముక్కామల
రమణారెడ్డి, రాజబాబు మొ॥ వారు

దర్శకత్వం: విశ్వనాథం
రచన: జి.కృష్ణమూర్తి B.A.,
సంగీతం కోదండపాణి

ప్రొడ్యూసర్
టి.సి.సుబ్బన్న

విడుదల
ఆంధ్ర: గౌతమి పిక్చర్స్
విజయవాడ

నిర్మాతలు
ఇందిరారమణా పిక్చర్స్
మద్రాసు-34

సంక్రాంతి శుభాకాంక్షలతో
అతి త్వరలో!

సువర్ణ ఫిలిమ్స్ వారి
ఆటబొమ్మలు

దర్శకత్వం.విశ్వనాథం
నిర్మాత...టి.సి.సుబ్బన్న

VIJAYA PARTHAN,

డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర.గౌతమి పిక్చర్స్. సీడెడ్. జయలక్ష్మి పిక్చర్స్. నైజా.నేషనల్ ఆర్టు పిక్చర్స్.

భారతీయ కల్పనా సాహిత్యం

అఖిలభారత రచయితల మహాసభలో చర్చలు

— శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఇటీవల కేరళలో జరిగిన అఖిలభారత రచయితల అయిదవ మహాసభలలో సాహిత్యానికి సంబంధించిన చర్చలు అనేకం జరిగాయి — కవిత్వము: కల్పనా సాహిత్యము, నాటకాలు, సినిమాలు, చిత్రకళ, సంస్కృతి, విమర్శ వగైరాలను గురించి వీటిలో కల్పనా సాహిత్యం గురించి జరిగిన చర్చకు నేను సాక్షిత్వం చెయ్యటం జరిగింది.

కల్పనా సాహిత్య విభాగం కింద చేరే కథా నవలా అనే వాటి మధ్యగల తేడాలను దూరంగా వివరించి, చర్చలో పాల్గొనేవారు కొన్ని అంశాలను ప్రతిపాదించినట్టయితే వాటిపైన చర్చ జరుపుదామని నేను ముందుగా సూచించాను.

శ్రీ యుతులు డి. ఆంజనేయులు, అరిగపూడి రమేశచౌదరి, మల్లాది కృష్ణమూర్తి, గురుముఖ్‌సింగ్‌జీత్, మనోజదాస్, రాజేంద్ర యాదవు, జె. హెచ్. కిసరీ (అమెరికా), ఆర్. ఎస్. సుదర్శనం, నిత్యానంద మహాపాత్రో, శ్రీమతి అనితాషీల్ గంగాధరన్, కె. దొరస్వామి, చునిలాల్ మాదియా మొదలైనవారు వేరువేరు అంశాలు ప్రతిపాదించారు. వాటిలో ముఖ్యమైనవి:

1. కథానికా, నవలా రచనలలో శిల్పం పాటించబడటం లేదు. చాలామంది కథానికను సాగదీస్తూపోతే నవల అవుతుందనుకుంటున్నట్లు కనబడతారు.

2. దేశంలో కొన్ని మంచికథలైతే వచ్చాయిగాని ప్రసందసాహిత్యంలో నిలబడగల ఉత్తమ భారతీయనవల ఒక్కటి కూడా వెలువడలేదు.

3. భారతీయ రచయితలు ఇంగ్లీషులో రాయరాదనటం తప్పు. మన దేశంలో కొద్దిమంది రచయితలు ఇంగ్లీషులోమాత్రమే రాయగలరు. వారి నాథనలో రాయవద్దంటేరాయటం మానుకోవలసిందే. (భారతీయులు తమ స్వతంత్ర రచనలను దేశభాషలలోనే చేయాలన్న సూచన వాత్స్యాయనగారి అధ్యక్షోపన్యాసంలో చేయబడింది.)

4. భారతీయ సాహిత్యానికి ఒకసమిష్ట జాతీయ స్వరూపం ఉండటం సాధ్యమే. (భారతీయ సాహిత్యం ఒక విశిష్ట జాతీయ రూపాన్ని పెంపొందించుకోవాలన్న సూచన కూడా వాత్స్యాయనగారిదే)

5. తగినంత పబ్లిసిటీ లేకనే మన నవలలు ప్రాముఖ్యం చెందకుండా ఉన్నాయి. ఇతర దేశాలలో ప్రచురణకర్తలు మామూలు నవలలకు కూడా వల్లమాలిన పబ్లిసిటీ ఇచ్చి లోకానికంతకూ తెలియచేస్తారు.

6. మన భారతీయులకు కథ చెప్పుట చాతనయినట్టుగా కల్పనా సాహిత్యం సృష్టించటం చేతకాదు.

7. ధారావాహికలు సాహిత్యాన్ని కంపు చేస్తున్నాయి. వీటికి గిరాకీ అంతకొన్ని ధారావాహికలు రచన అరంభం కాకముందే ప్రకటించబడుతున్నాయి.

8. "భారతీయత" అవసరం. ఆర్. కె. నారాయణ్ వంటి రచయిత (ఇంగ్లీషు నవలలో) విజయం సాధించగలిగింది తన రచనలలోని "భారతీయత" కారణంగానే.

9. జీవితం నిరాశాజనకంగా ఉంటుంది. రచయిత జీవితాన్ని తన బుద్ధితో కల్పన చెయ్యాలి.

10. భారతీయ నవలలు బాగాలేకపోవటానికి కారణం వాటిలో ఉండే ఏకపాత్రనికీ, విధానానికీ అతక్కపోవటం. నవల బూర్జువా స్వభావం కలిగిఉండాలి. (కిసరీ సూచన)

ఇలాటి సూచనలు జరిగాక చర్చ సాగింది. ఈ చర్చలో అనితాషీల్ మొదలైనవారు చాలామంది పాల్గొన్నారు. అయితే చర్చించబడిన అంశం ఒకే ఒకటి: కల్పనా సాహిత్యానికి ఒక జాతీయ స్వరూపం ఉంటుందా? ఉండదా? ఈ ప్రశ్నను క్షుణ్ణంగా చర్చించిన మీదట కల్పనా సాహిత్యానికొక జాతీయ స్వరూపం ఉండటానికి అవకాశం లేదని తేల్చారు.

ఇతర అంశాలపై చెప్పుకోదగిన చర్చ ఏమీ జరగలేదు. ఎవరి విశ్వాసాలనువారు వ్యక్తం చేసుకున్నారే తప్ప, తమ విశ్వాసాలను సమర్థించుకోవటానికి గాని, తప్పని విశ్వాసాలను ఖండించడానికి గాని ఎవరూ ముందుకు రాలేదు.

జీవితం రాయాలి అన్నారు. రాజకీయ, సాంఘిక సంక్షుభితం ప్రస్తావం కల్పనాసాహిత్యం మీద ఉండటం గురించి ఎవరూ ప్రస్తావించలేదు. అందువేత ఆ సాహిత్యం పరిణామరహితమైన దన్నట్టుగానే అందరూ మాట్లాడారు. కిసరీ మాత్రం దూరదృష్టి చిత్రదాన వచ్చాడు. ఆ తరవాత జరిగే పరిణామాన్ని ప్రస్తావించలేదు.

ఈ రచయితల మహాసభకు ఆహ్వానసంపూర్ణమైన పాత్ర(Fact)పరిశీలనలిచ్చిన కర్త అయిన శ్రీ ఎం. కె. కె. నాయర్ యీ చర్చను అమూలాగ్రం వినే, మధ్యలో తాను రెండుముక్కలు చెప్పటానికి అనుమతి కోరాడు. అయన చెప్పినది ఇది:

అయన. బరిలోనూ వారి వారి నమ్మకాలను వ్యవస్థాపించటానికి మూడేళ్ళపాటు అహోరాత్రాలు కృషిచేశాడు. చివరకు సత్యశోధనపైన క్షణంలో వారు పొందిన ఆనందం వర్ణనాతీతం. అనంతవాక్యాలు రాయాల్సా ఒకనొకడు కాపి చుట్టారట.

'ఇలాటి నవ్వు, పేజీలు కథలో ఎందుకు చిత్రించరూ?' అని అడిగా రాయన. అయన తనవరంమొక్క అరంభాన్ని చిత్రించే సాహిత్యం కొనసాగటం స్వాభావికమే. కాని అది అ పరిశీలనలోనే మనిషిని కాస్త్రీయ దృష్టిలో ఎంత నీరసమైన సాహిత్యం అవుతుందనుటంలో అయన ఆలోచించలేదు. దీనికి అయన మూడేళ్ళగురించి మిగిలినవారు కూడా ఎలాటి వ్యాఖ్యానించలేదు. కారణం, వారికి సిద్ధాంతపరమైన ఎట్టకోవటమే అయి ఉంటుంది.

— మందిర్ రెడ్డి కృష్ణారెడ్డి

స్కెచ్

లోకమెరుగని సత్యం

శ్రీ తుమ్మలపల్లి నరసింహమూర్తి

స్త్రీలపు కొటిన కట్టం. ఆయన వచ్చారేమోనని తలుపు తీసింది. తలుపు చప్పుడుకి రెండడుగులు వెనక్కి వేశాడు. చిరిగినగుడ్డలు, వళ్ళంతా మురికి, సంస్కారరహితమైన జుట్టు. చూడగానే చెరిగిపోయిన చరిత్రకారుడులా వున్నాడు. వయస్సు ఇదేళ్ళ దాటి వుండదు. ఆ ముఖంలో భయం కనపడుతోంది.

బిత్తలచూపుతో నోచుకొని ఆమె హృదయంలో అనురాగం తీయగా కదిలింది. వాడి ఆకారంతో ప్రమేయం లేకుండా ఆమెలోని మాతృత్వం వాడి స్థితికి పానుబూతిని చూపి దరగా తీసుకోమంది.

'ఎవరు బాబూ...ఏం కావాలి'

"ఆయనకి ....." బెదురుగా అన్నాడు. మాట పూర్తి చెయ్యలేకపోయాడు. జేబులో కాగితం తీసి నలుపుతున్నాడు.

"ఏమిటి బాబూ ... అది ఇలాగే ..." చెయ్యి వెనక్కి లాక్కున్నాడు.

ఆమె నాలుగడుగులు ముందుకువేసి కాగితం లాక్కుంది.

బైటువేసి చదివింది. ఆమెలో ఈర్ష్య నవలు చేసింది. శ్రీ సహజమైన మాతృభావం దానిముందు తట్టుకోలేక ప్రక్కకి తప్పుకుంది. ఆమె ముఖం ఎర్రబడింది.

"పో...ముష్టివెధవ...ఏనాడో పరగడుపు పోయిందనుకున్న పీడ యింకా పట్టిపీడిస్తోంది. పోయిక్కడనుంచి" ఆమె భయంకర కంఠధ్వనికి హడలి పోయాడు.

గేటు తీసుకుని ఆయన లోపలికివస్తున్నారు. ఆమె త్వరపడింది. విషయం తెలిస్తే పరిణామాలెలా పరిణమిస్తాయో! వీడిని వెంటనే పంపెయ్యాలి.

"పోరా...ఇంకా నుంచున్నా వెందుకు? వెయ్యటానికేమీ లేదు" "ఏమిటిది...?"వాడు ఆయన్ని ఆపాద మస్తకం పరీక్షించి చూస్తున్నాడు.

"వీడెవడు?"

"ఎవరో ముష్టివెధవ...పొమ్మన్నా పోవటంలేదు."

"వాడికేదయినా వెయ్యకపోయావు?"

"వాడికోరిక తీర్చటం అంత సులభం కాదులెండి."

వాడి కళ్ళంట నీళ్ళు రాలుతున్నాయి.

వాడిని అప్పుడని ఆయన లోపలికి పోబోయాడు.

"ఏమండీ ...మరే...మరి..."చెప్పాలనుకున్నమాట కంఠంలోనే ఆగిపోయింది. వాడు వంగుని ఆయన కాలు పట్టుకున్నాడు.

ఆయనకి చిరా కేసింది. 'ముష్టివెధవ ... ఏమి టిది' కాలు లాక్కున్నాడు. బూటు వాడి ముఖానికి తగిలింది. 'అమ్మా...' అంటూ పడిపోయాడు. ఆయనలోని మానవత్వం ఓసారి వెనక్కిచూసింది. ఆమె జరగబోయేదాన్ని ఎలా వూహించిందో 'రంకి వాడే పోతాడు' ఆయన చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకెళ్ళింది. ఇద్దరి మధ్య తలుపులు మూయబడ్డాయి.

వంటగదిలోకిపోతూ కోపంతో చేతిలోకాగితం రెండుగాచేసి ప్రక్కన పడేసింది. బూటు పూడదీస్తూ ఆయన వంగాడు. కాగితం ముక్కలు కంట పడ్డాయి. రెండూ దగ్గరగా చేర్చి చూశాడు. హృదయస్పందన ఆగిపోయింది. ఎడుస్తున్న చేతుల్లో పట్టుకున్నాడు. కంటిముందరి అక్షరాలు కదిలిపోతున్నాయి.

"ఏమండీ ... నమస్కారాలు. నా అంత్యఘడియల్లోనైనా మిమ్మల్ని చూడగలనేమో ఒకసారి అనుకున్నా. కాని నా కా ప్రాప్తి లేదు. ఈ పనికందు మీ విధి. తప్పం, న్యాయస్థానం మీతో నాబంధాన్ని అబద్ధం అని నిర్ణయించి తెంపగలిగినా మీ యిద్దరి బంధాన్ని తాకే ధైర్యంలేదు. అది పవిత్రమైనది. అందం, అందుకే బాబుని మీ దగ్గరకి పంపుతున్నాను. పెంచండి..."

ఆమె పేరు ఉచ్చరించే ధైర్యంకూడా లేనంతనికి, రక్తంలో జీర్ణించిన సంబంధం ఎమ్మున లాగింది ప్రాణాన్ని. తను తన్నినప్పుడా పసి హృదయం ఎంతగా విలవిలించిందో? తనే చేశాడు! ఇప్పటికీ లోకంకోసం ధనువడి ఆమెకి చెయ్యరాని ద్రోహం చేశాడు. ఆమెను లోకం దృష్టిలో దోషిగా పతితగా నుంచోపెట్టాడు.

భార్య లోపలికి పిలిచింది. ఆలోచనకి అంతరాయం కలిగింది. అన్నం ముందు కూర్చుంటే నులో తనకు కనపడేపదార్థాలు నత్యంలో అశని ఘటం మొగిసింది.

నవ సంక్రాంతి

చేమంతులు పరిమిచ్చినవి
పూబంతులు విరబూసినవి
హేమంతపు ఛాయలు మెరసినవి
సీమంతిని జడలో మురిసినవి.
పంటలు బాగుగ పండినవి
కంటికింపుగ...దరసినవి
యింటను గాదెలు నిండినవి
గుండెల మోదము నింపినవి.
చిలుకలు కిలకిల పలికినవి
గంటలు గణగణ మ్రోగినవి
గాజులు గలగల కదలినవి
గ్రామమ్మంతయు లేచినది.
ముగ్ధలు చేకువ మేల్కొనిరి
ముచ్చట ముగ్గులు పెట్టితిరి
పిల్లలు గొబ్బిని గొలిచితిరి
గొబ్బున ముగ్గుల పుంజితిరి
చల్లని గాలులు వీచినవి
చక్కగ చెంపలు సోకినవి
మదిలో హర్షపు వాహినులే
మలుపులు తిరుగుచు పారినవి.
సంక్రాంతి యేతెంచినది
సంబరాలనే యిచ్చినది..
పల్వరమంతయు చలాగుననే
పరిల్లవలెనని పలికినది.

లా ప ణ్యా

Lenin comrade and man

By M. Bychkova

This book brings out the human qualities of Lenin's character, his modesty and warmth of heart, his high regard and consideration for the man of labour. It contains numerous letters and notes written by Lenin, his marginal notes made on telegrams and also excerpts from reminiscences of Lenin by workers, peasants and intellectuals.

pp 193 Rs. 0.85

VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, Hyderabad.

ADMARK